RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 143 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 20-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

పుస్తకమునకట్ట పూర్తిగ వేసిన
చిరిగిపోదునసలు చీకిపోదు
పడతులంత గూడ బట్టలు నిండుగా
వేసుకున్నవార్కి వెతలు రావు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




### ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ...

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి

**అనూహ్యంగా తెలంగాణ వ్యక్తికి అవకాశం**

- హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా విధులు
- సమావేశమై ఖరారు చేసిన విపక్ష నేతలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు.

-మిగతా 2 లో



### 40 అంతస్తుల భవనమంత పొడవైన

## రాకెట్ నిర్మిస్తున్నాం

- వెల్లడించిన ఇస్రో చీఫ్ నారాయణన్

**న్యూఢిల్లీ,** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చీఫ్ వీ నారాయణన్ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇస్రో 40 అంతస్తుల భవనం అంత పొడవైన రాకెట్‌ను నిర్మిస్తుందని.. 75 టన్నుల పేలోడ్‌ను తక్కువ ఎత్తులోని భూకక్ష్యలోకి తీసుకెళ్లగలదని తెలిపారు. ఆయన హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ ఏడాది ఇస్రో నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ వంటి ప్రాజెక్టులను చేపట్టనుందని పేర్కొన్నారు. భారతీయ రాకెట్ ద్వారా 6,500 కిలోల అమెరికన్ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం తయారు చేసిన మొదటి లాంచర్ 17 టన్నుల బరువు కలిగి ఉండేదని.. ఇది 35 కిలోల పేలోడ్‌ను భూమి దిగువ కక్ష్యకు పంపారన్నారు.ఈ రోజు మనం 75వేల కిలోల పేలోడ్‌ను పంపగల రాకెట్‌ను తయారు చేస్తున్నామని.. దీని ఎత్తు

-మిగతా 2 లో


### తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా

# ఎన్నుకుందాం

**పార్టీలకతీతంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం**

**రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం**

**తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సీఎం రేవంత్ వినతి**



**హైదరాబాద్, ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పార్టీలకు అతీతంగా తెలుగవాడైన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయలేదని, ఇండియా కూటమి అభ్యర్తిగా మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. పివిని నంద్యాల నుంచి ఎన్నుకునే సమయంలో ఆనాడు ఎన్టీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు పిలుపునిచ్చారని, ఆయన స్ఫూర్తితో మనమంతా తెలుగువాడైన సుదర్వన్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు-

-మిగతా 2 లో



### చైనా విదేశాంగ మంత్రితో

## ప్రధాని భేటీ..

- సరిహద్దులో శాంతి స్థాపన లక్ష్యంగా చర్చలు..!

**న్యూఢిల్లీ,** షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశాల్లో పాల్గొనాలంటూ చైనా నుంచి పిలుపు అందుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆ దేశ ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు. మంగళవారం ఢిల్లీలో మోడీ చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యూ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చైనీస్ మినిస్టర్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై ప్రధాని చర్చించారు. అంతేకాదు ఇరుదేశాల సరిహద్దుల్లో శాంతి స్థాపన దిశగా చర్యలు తీసుకోవాలనే అంశాన్ని కూడా మోడీ, వాంగ్ యూల మధ్య ప్రస్తావనకు వచ్చింది.'చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యూను

-మిగతా 2 లో



## తక్షణమే కేబుల్ వైర్లు కట్ చేయండి

- ప్రమాదకారక కేబుళ్లను లేకుండా చూడాలి
- అధికారులకు డీప్యూటి సీఎం భట్టి ఆదేశం

**హైదరాబాద్,** విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం

-మిగతా 2 లో

### విద్యా ఉద్యోగాల్లోనే

## రిజర్వేషన్లు

- రాజకీయ రిజర్వేషన్ల అవసరం లేదు
- ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించడం లేదు
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీ ప్రత్యామ్నాయం
- వికారాబాద్ పర్యటనలో బీజేపీ అధ్యక్షుడు రాంచంద్రరావు



**వికారాబాద్,** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను బీజేపీ శ్రేణులు గజమాలతో సన్మానించారు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని..

-మిగతా 2 లో

### బెట్టింగ్ యాప్‌లకు

# ముకుతాడు

**ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం**

- నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం
- కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం
- కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే
- కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు- సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ- అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ- అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు-

-మిగతా 2 లో



## పెట్రోల్,డీజిల్ పైపన్నులు ఎత్తేయాలి

- గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
- చేనేతపై 5శాతం జిఎస్టీ పూర్తిగా ఎత్తేయాలి
- జీఎస్టీ కౌన్సిల్ భేటీ సందర్భంగా కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్,** ఈ నెల 20న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ స్లాబ్ రద్దు లేదా మార్పు అంటూ కేంద్రం గత వారం రోజులుగా ప్రచారం చేసుకుంటుంది. వీటి ద్వారానే ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి వస్తుంది అంటూ ప్రాపగాండ చేస్తుంది. గత పుష్కరకాలంగా లక్షల కోట్ల రూపాయలు పెంచిన పెట్రోల్, డీజిల్, ఎల్పిజి రేట్ల రూపంలో ప్రజల నుంచి దోచుకుంది.

-మిగతా 2 లో

## తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

- రైతులను ఇబ్బందులు పడకుండా చూడండి
- బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు మానితే మంచిది
- పీసీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా టీ-పీసీసీ చీఫ్ మహేష్

-మిగతా 2 లో

## చైనా విదేశాంగ మంత్రితో ప్రధాని భేటీ..

(మొదటి తరువాయి)

కలవడం చాలా సంతోషంగా ఉంది. నిరుడు ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కజాన్‌లో భేటీ అయినప్పటి నుంచి భారత్, చైనాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతి కనిపిస్తోంది. ఇరుదేశాలు తమతమ ప్రయోజనాలు, సున్నితమైన విషయాలను పరస్పరం గౌరవించుకుంటూ సాగుతున్నాయి.స్కో సమావేశం సమయంలో తియాంజిన్‌లో జరుగబోయే తదుపరి మా భేటీకోసం ఆతృతగా ఎదురుచూస్తున్నాను. భారత్, చైనాల మధ్య ధృఢమైన, నిర్మాణాత్మకమైన బంధాలు ఆసియాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా శాంతి, సంతోషాల స్థాపనలో కీలకమవుతాయి' అని మోడీ పేర్కొన్నారు. ప్రధానితో భేటీకి ముందు చైనా మంత్రి వాంగ్ భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్, విదేశాంగ మంత్రి జై శంకర్‌తో సమావేశం అయ్యారు.

### 40 అంతస్తుల భవనమంత పొడవైన

## రాకెట్ నిర్మిస్తున్నాం

(మొదటి తరువాయి)

40 అంతస్తుల భవనం అంత ఎత్తులో ఉంటుందని చెప్పారు. ఈ సంవత్సరం ఇస్రో భారత నావికాదళం కోసం నిర్మించిన టెక్నాలజీ ప్రదర్శన ఉపగ్రహంచ మిలిటరీ కమ్యూనికేషన్ ఉపగ్రహం ను ప్రయోగించాలని యోచిస్తున్నట్లు నారాయణన్ వెల్లడించారు. ఇది ప్రస్తుత (రుక్మిణి) ఉపగ్రహాన్ని భర్తీ చేయనుందని వెల్లడించారు. ప్రస్తుతం అంతరిక్షంలో కక్ష్యలో భారత్ 55 ఉపగ్రహాలను కలిగి ఉందని, రాబోయే మూడు-నాలుగు సంవత్సరాలలో ఇది మూడు రెట్లు పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణ్‌కు గౌరవ డాక్టరేట్‌ని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. భారతదేశ అంతరిక్ష కార్యక్రమానికి నారాయణన్ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.

## తక్షణమే కేబుల్ వైర్లు కట్ చేయండి

(మొదటి తరువాయి)

విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులతో సమీక్షించిన భట్టి వరుస ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారకంగా ఉన్న కేబుల్ వైర్లను కట్ చేయాలన్నారు.

## తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

(మొదటి తరువాయి)

కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపీల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు రహదారి పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి బండి సంజయ్ కి ఇది మంచి పద్దతి కాదని సూచించారు. యూరియా కోసం సిఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని తెలియజేశారు. బిజెపి, బిఆర్ఎస్ లోపాయపాకారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని, కాంగ్రెస్ అభాసుపాలు చేయాలని బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

## విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

(మొదటి తరువాయి)

రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని... నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు. బీసీలకు ఇప్పటికే బీసీ-బీ, బీసీ-ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని... రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని... రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని.. రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదని... ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని అన్నారు రామచందర్ రావు.రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామని.. అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధి చెందిందని, అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని అన్నారు రామచందర్ రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారని.. గత బీఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ ఒకే తీరుగా పాలనలో వైఫల్యం చెందాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితబంధు, రైతుబంధు అంటూ మాయమాటలు చెప్పి, సరిగ్గా అమలు చేయక మోసం చేసిందని... అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపారని అన్నారు.

# ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

(మొదటి తరువాయి)

2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది. ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాల పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇండియా కూటమి నుంచి డీఎంకే ఎంపీ తిరుచ్చి శివను రంగంలోకి దింపుతారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ అకస్మాతుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణంగానే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు- ఆయన ప్రకటించారు. కానీ ఆయనకు ఇంకా రెండేళ్లకు పైగా పదవి కాలం ఉన్నప్పటికీ ఎందుకు రాజీనామా చేశారంటూ మోదీ ప్రభుత్వంపై ఇండియా కూటమిలోని పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు సంధించారు. ఇక జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ.. పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయినా చివరకు ఆ పదవి ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వరించింది. దీంతో ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి పదవులకు వివిధ రాష్ట్రాల గవర్నర్లను ఎన్డీయే ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ముతోపాటు- ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్‌ఖన్ సైతం ఈ పదవి చేపట్టేముందు గవర్నర్‌గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అలాగే సీపీ రాధాకృష్ణను సైతం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో దక్షిణ్యాదికే చెందిన మాజీ సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఇండియా కూటమి అధికారెన్డిఎకు షాక్ ఇచ్చింది.

## తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

(మొదటి తరువాయి)

చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ-పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ ప్రజలకు గర్వ కారణమని అన్నారు. కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఒవైసీ ఒకే మాటపై నిలబడి పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని.. ఓట్ల చోరీతో దేశాన్ని పరిపాలించాలని చూస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. రాజ్యాంగాన్ని రక్షించడం అందరి బాధ్యత అని.. రాజ్యాంగ సంస్థలను రక్షించుకోవడం ఇప్పుడు అవసరమని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చేస్తున్నవారిని ఓడించాలని.. రైతు కుటుంబంలో జన్మించిన సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించడమే కాకుండా.. రాజ్యాంగ నిపుణుడిగా సుదర్శన్ రెడ్డికి పేరు ఉందని అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు ఇండియా కూటమికి తెలంగాణ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు సీఎం రేవంత్. తెలుగు రాష్ట్రాల ఎంపీలంతా ఒకతాటిపైకి వచ్చి సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు

(మొదటి తరువాయి)

కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు- కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు- లైట్ తీసుకుంటు-న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయిన ప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా- బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ- మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాజస్థాన్‌లోని కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టానున్నారు. కోట-బుంది గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఒడిశాలో కటక్-భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని.. అలాగే ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.

## పెట్రోల్,డీజిల్ పైపన్నులు ఎత్తేయాలి

(మొదటి తరువాయి)

ఒక వైపు ప్రతి నెల వేలాది రూపాయాలు పెట్రోల్, ఎల్పిజి, డీజిల్ రూపంలో భారం మోపుతూ.. జిఎస్టి స్లాబ్ మార్పు వలన కేవలం పదుల రూపాయల భారం తగ్గిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ధరల తగ్గింపుపైన చిత్తశుద్ధి ఉంటే.. దానికి ప్రాథమిక కారణమైన పెట్రో ధరలను తగ్గించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ తగ్గితే రవాణా భారం తగ్గి.. దాదాపు అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పిజిపైన పన్నులు తగ్గించి.. సెస్సులను పూర్తిగా ఎత్తివేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోండని అన్నారు. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సందర్భంగా కొన్ని కీలకమైన ప్రజా సమస్యలను మీ దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ బహిరంగ లేఖ రాస్తున్నానని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర మంత్రిగా, ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రజల పక్షాన మా వాదనను వినిపించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేతన్నల సంక్షేమానికి కేసీఆర్ గారి నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను ఏ కోశానా పట్టించుకోని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీ విధించింది. చేనేత వస్త్రాలపై ఇప్పుడున్న 5 శాతం జీఎస్టీని కూడా పూర్తిగా రద్దు చేయాలని మరోసారి నేను బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాను.జీఎస్టీలోని 12 శాతం స్లాబ్‌ను రద్దు చేసి, పేద, మధ్యతరగతి ప్రజలకు ఏదో మేలు చేస్తున్నట్లు- కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇది ప్రజలను మభ్యపెట్టే మరో 'జుమ్లా' తప్ప మరొకటి కాదు. మొత్తం జీఎస్టీ పరిధిలోని 22 లక్షలకోట్లకు పైగా వచ్చే ఆదాయంలో ఈ 12 శాతం స్లాబ్ వాటా కేవలం 5 శాతం మాత్రమే. ఇంత నామమాత్రపు వాటా ఉన్న స్లాబ్‌ను రద్దు చేసి,అందులోని వస్తువులను వేరే స్లాబుల్లోకి మార్చి దేశ ప్రజలందరినీ ఉద్ధరించినట్లు- మోడీ ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదంగా కనిపిస్తుంది. గత దశాబ్ద కాలంగా పాలు, పెరుగు, పప్పు, ఉప్పు లాంటి నిత్యావసరాలపై కూడా జీఎస్టీ విధించి సామాన్యుడి నడ్డి విరిచింది మీ బీజేపీ ప్రభుత్వం. ఇంతేకాదు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను అడ్డగోలుగా పెంచి లక్షల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపింది. ఈ పాపాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు స్లాబ్ రద్దు అంటూ లీకులు ఇస్తూ ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గత పన్నెండేళ్లుగా బీజేపీ పాలనలో విపరీతంగా పెరిగిన ధరలతో దేశ ప్రజలు అల్లాడిపోతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల సంపదను లూటీ చేస్తున్న ఈ భారాన్ని తగ్గించకుండా, జీఎస్టీలో నామమాత్రపు మార్పులు చేయడం తో ప్రజలకు ఒరిగే ప్రయోజనం శూన్యం. పెంచిన పెట్రో, ఎల్పీజీ ధరలను తగ్గిస్తేనే రవాణా భారం తగ్గి ఆటోమెటిక్ గా ధరాభారం తగ్గుతుంది. ఇక పెట్రో ధరలను పన్ను రూపంలో కాకుండా సెస్సుల రూపంలో పెంచడం మీరు తీసుకున్న మరో అప్రజాస్వామిక నిర్ణయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. పన్నుల రూపంలో పెంచితే వచ్చిన ఆదాయంలో రాష్ట్రాలకు వాటా ఇవ్వాల్సి వస్తుందన్న అక్కసుతో పెట్రో రేట్లను సెస్సుల రూపంలో పెంచి మీరు రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బకొట్టాలని చూశారు. బలమైన రాష్ట్రాలు ఉంటేనే బలమైన కేంద్రం ఉంటుందన్న సమాఖ్య స్ఫూర్తిని మరిచి మీరు వ్యవహరించారు. అందుకే పెట్రో, ఎల్పీజీ రేట్లను తక్షణమే తగ్గించడంతో పాటు- సెస్సులను పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## 2025 ఆగస్టు 20, బుధవారం




మాసం- పక్షం
శ్రావణ మాసం (అమాంత)
కృష్ణపక్షం
తిథి
ద్వాదశి: ఆగస్టు 19 రాత్రి 03:14 -ఆగస్టు 20 రాత్రి 01:12 వరకు
త్రయోదశి: ఆగస్టు 20 రాత్రి 01:12 - ఆగస్టు 21 ఉద. 11:20 వరకు
నక్షత్రం
ఆర్ద్ర: ఆగస్టు 19 సా. 06:48 - ఆగస్టు 20 సా. 04:33 వరకు
పునర్వసు: ఆగస్టు 20 సా. 04:33 - ఆగస్టు 21 సా. 02:42 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:27 - 5:13
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:46
అమృతకాలం: ఉదయం 7:29 - 9:00
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 12:38 - 2:10
యమగండం: ఉదయం 7:35 - 9:07
దుర్ముహూర్తం: ఉదయం 11:18 -
12:09 & మధ్యాహ్నం 2:43 - 3:34
వర్జ్యం: ఉదయం 7:29 - 9:00

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### -ఎన్నం ప్రకాష్



**కరీంనగర్, ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌ను బీజేపీ నేత ఎన్నం ప్రకాష్ పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ బిల్లు విషయంలో స్పష్టత లేకుండా ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. రెవంత్ రెడ్డి వ్యాఖ్యలు రాజ్యాంగబద్ధత లేకుండా, ముస్లింలను బీసీ కోటాలో చేర్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు decades పాటు కార్యకర్తలుగా పనిచేసి ఎదిగారని, కాంగ్రెస్ నేతలు మాత్రం రాజకీయ లబ్ధికే ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. "బీసీలకు న్యాయం చేయాలంటే చట్టసవరణ చేసి బిల్లు రూపొందించాలి. మాటలతో మభ్యపెట్టడం సరికాదు," అని హెచ్చరించారు. బీజేపీ బీసీ హక్కుల పరిరక్షణకు చిత్తశుద్ధితో, రాజ్యాంగబద్ధంగా ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు.

# కొత్తపల్లి దేవాలయ భూములపై ఏఐఎఫ్బీ ఫిర్యాదు

### -అక్రమ లీజు రద్దు చేయాలి - ఆర్డీవోకి బండారి శేఖర్ వినతి




**కరీంనగర్ ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కొత్తపల్లి (హవేలి)లోని శ్రీ సచ్చిదానంద స్వామి, వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ భూములు, ప్రభుత్వ శిఖం భూములపై అక్రమంగా రహదారి ఏర్పాటు చేసి, 99 సంవత్సరాల లీజుకు 98 లక్షలకు ఇచ్చిన వ్యవహారంపై ఏఐఎఫ్బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఆర్డీవో, తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేశారు. "దేవాలయ ట్రస్టు కమిటీ అనుమతి లేకుండా లీజు ఇవ్వడం, కోట్ల రూపాయల లావాదేవీలు జరగడం, ప్రహరీ గోడ కూల్చి రహదారి ఏర్పాటు చేయడం సిగ్గుచేటు," అని ఆయన విమర్శించారు. లీజు తీసుకున్న సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ఫాతిమా రెడ్డి సహా సంబంధితులపై ల్యాండ్ గ్రాబింగ్, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# వినుకొండలో మెగా కిసాన్ మేళా

**పల్నాడు ప్రతినిధి.ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రభుత్వ చీఫ్ విప్,వినుకొండ శాసనసభ్యుడు జీవి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా కిసాన్ మేళా సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజవరపు అచ్చం నాయుడు, ఎమ్మెల్యేలు బ్రహ్మారెడ్డి అరవింద బాబు, కన్నా లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జి డి సి సి బి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు నల్లబోతుల వెంకట్రావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి సింగిల్ విండో చైర్మన్లు

### ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆధ్వర్యంలో భారీ చేరికలు



**మానకొండూర్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మానకొండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పీఏసీఎస్ చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. చేరినవారిలో గాలిపల్లి చైర్మన్ అన్నాడి అనంతరెడ్డి, తాడికల్ చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి, గట్టుదుద్దెనపల్లి చైర్మన్ అనభేరి రాధాకిషన్ రావు, మానకొండూర్ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, దేవంపల్లి చైర్మన్ కసిరెడ్డి లలిత-ప్రభాకర్ రెడ్డి ఉన్నారు. గట్టుదుద్దెనపల్లి సంఘం రాష్ట్రంలో రెండో అతిపెద్ద సహకార పరపతి సంస్థగా గుర్తింపు పొందినది. రైతు సంక్షేమం, ప్రజాపాలన, అభివృద్ధి పథకాల అమలుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందని, అందుకే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరినట్టు నాయకులు తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ యూరియా సరఫరా లోపాలను విమర్శిస్తున్న తరుణంలో, ఆ పార్టీకి చెందిన నేతలే కాంగ్రెస్‌లో చేరడం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ సత్తు మల్లేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ ఉపాధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గుజ్జుల రవీందర్ రెడ్డి, అలువాల కోటి తదితరులు పాల్గొన్నారు.

# సమతా గ్రంథాలయాన్ని సందర్శించిన తోకల రమేష్

### -దుర్గం నగేష్ సేవలకు అభినందనలు
### -జ్ఞాన సేవకు ప్రజా సంఘాల తోడ్పాటు అవసరం



**రామగుండం,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయాన్ని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నేత తోకల రమేష్ సందర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇంటిని గ్రంథాలయంగా మార్చి సేవలందిస్తున్న దుర్గం నగేష్ దంపతులను ఆయన అభినందించారు. 'దొంగ దొంగిలించలేని జ్ఞానం మాత్రమే విద్యార్థులకు భవిష్యత్తును నిర్మిస్తుంది. గ్రంథాలయాల ద్వారా విద్య, నైపుణ్యాల అభివృద్ధి సాధ్యమవుతుంది. పుస్తక ప్రేమికులు, సామాజిక సేవకులు, ప్రజా సంఘాలు ఈ అభియానానికి తోడ్పాటు అందించాలి," అని రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీల, భూష్పాక రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పీరియాడిక్ టేబుల్ మాంత్రికురాలు

### -సమన్వితకు వరల్డ్ రికార్డ్ ప్రశంస
### -31 సెకండ్లలో 118 మూలకాలు
### -స్కాలర్స్ విద్యార్థిని ఘనత










**కరీంనగర్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** లక్ష్మీనగర్‌లోని స్కాలర్స్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వేముల సమన్విత, రసాయన శాస్త్రంలోని పీరియాడిక్ టేబుల్‌లోని అన్ని మూలకాల పేర్లను కేవలం 31 సెకండ్లలో చూడకుండా చెప్పి వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంస పత్రాన్ని అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ టి. జగన్ మోహన్ రావు, డైరెక్టర్ టి. పవన్ కుమార్, ప్రిన్సిపల్ జి. లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఆమెను అభినందించారు. విద్యార్థిని ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# వైభవంగా చౌడమ్మ అమ్మవారి బోనాలు

### తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా బోనం - రవీందర్ యాదవ్







**కేశంపేట, ఆగస్టు 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ సాంస్కృతిక వైభవంలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో చౌడమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆషాడం, శ్రావణ మాసాల్లో గ్రామదేవతలకు బోనం సమర్పించడం మన సంప్రదాయానికి నిదర్శనం. మొక్కులు తీర్చుకుంటే సకల శుభాలు కలుగుతాయి. పాడి పంటలు పుష్కలంగా పండుతాయి. వ్యాధులు రాకుండా అమ్మవారు కాపాడతారన్న నమ్మకం ప్రజల్లో ఉంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పీఏసీఎస్ చైర్మన్ జగదీష్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పర్వత్ రెడ్డి, మల్లేష్ యాదవ్, జమాల్, గోపాల్, మురళీ, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, నరేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

# ప్రకాష్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యపై ఎమ్మెల్యే స్పందన

### శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



**కూకట్పల్లి (ఆగస్టు 19):** ప్రకాష్‌నగర్‌లో డ్రైనేజీ పొంగిపొర్లి ఇళ్లలోకి నీరు చేరడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై, శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. తాత్కాలికంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్, ఇంజనీరింగ్, జిహెచ్ఎంసి అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత వైద్య సేవలు

### - గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభం
### -రాజ్ భవన్ సాంస్కృతిక భవన్లో వైభవంగా శిబిరం





**హైదరాబాద్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ గవర్నర్ విష్ణు దేవ్ వర్మ సూచన మేరకు రాజ్ భవన్ సాంస్కృతిక భవన్లో దివ్యాంగుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ శాఖ చైర్మన్ మామిడి భీమిరెడ్డి ఆధ్వర్యంలో, డిజేబుల్ ఫౌండేషన్ ట్రస్ట్, డాక్టర్ నారి చారిటబుల్ ట్రస్ట్, పిట్టి ట్రస్టు, అగర్వాల్ సేవాదళ్ సహకారంతో ఈ శిబిరం నిర్వహించబడింది. గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఎలక్ట్రిక్ వాహనాలు, కృత్రిమ అవయవాలు, వాకర్లు, వీల్ చైర్లు పంపిణీ చేశారు. "దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చిన ఎన్జీవోలు అభినందనీయులు. వారి ప్రోత్సాహానికి గుర్తుగా ఈ సంవత్సరం నుంచి 'ఎక్సలెన్స్ అవార్డు' ప్రారంభిస్తున్నాం," అని గవర్నర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రెడ్ క్రాస్ సీఈఓ రాములు, డాక్టర్ విజయ భాస్కర్, డాక్టర్ కీర్తన యాదవ్, కన్వీనర్ రమేష్ కోడిచెర్ల తదితరులు పాల్గొన్నారు. గవర్నర్, మంత్రి, ఇతర ప్రముఖులను గజమాలు, శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

# వేతనాల పెంపుదల కోసం ఛలో ప్రజా భవన్

**-సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జేఏసీ పిలుపు**
**- ఆగస్టు 22న భారీ కార్యక్రమం**



**పెద్దపల్లి,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఈరోజు ఓసీపీ -1 ఎస్ -డి బేస్ వర్క్‌షాప్ సెక్షన్‌లలో సమావేశం నిర్వహించారు. టీయూసీఐ ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి రాజేందర్, బ్రాంచ్ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్ పాల్గొని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల సమస్యలను విస్మరించారని విమర్శించారు. '22 జీవోను తక్షణమే గెజిట్ చేసి అమలు చేయాలి. వేతనాల పెంపుదలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి," అని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ నెల 22న ప్రజా భవన్ వద్ద నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు లింగయ్య, శ్రీనివాస్, సంపత్, రమేష్, ప్రసాద్, ఇమామ్, పర్వతాలు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

**ఫోటోలో పదిలమయ్యే జ్ఞాపకాలు**



**కరీంనగర్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తిరుమల్ నగర్‌లోని రవివర్మ స్టూడియోలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకుడు, మాజీ మేయర్ వై. సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై, ఫోటో కెమెరా పితామహుడు లూయిస్ డాగెర్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జ్ఞాపకాలను పదిలంగా నిలిపే శక్తి ఫోటోగ్రఫీకి ఉంది. మధురస్మృతులను జీవితకాలం గుర్తుండేలా చేసే కళ ఇది. చరిత్రను చాటి చెప్పే సాధనం ఫోటో," అని పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్ల సేవలను కొనియాడుతూ, వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాలిపెల్లి రవివర్మ, విరాట్, గిరీష్, కనపర్తి శ్రీనివాస్, కౌశిక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

**ఫోటోలకు గౌరవం – ప్రముఖ ఫోటోగ్రాఫర్లకు సన్మానం**



**కరీంనగర్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, ఫోటోగ్రఫీకి ఉన్న సామాజిక ప్రాధాన్యతను వివరించారు. ఫోటోగ్రఫీ అనేది జ్ఞాపకాలను పదిలంగా నిలిపే కళ మాత్రమే కాదు, ప్రజల్లో చైతన్యాన్ని కల్పించే శక్తివంతమైన సాధనం. ప్రభుత్వ యంత్రాంగానికి సైతం అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తోంది," అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న ఫోటోగ్రాఫర్లను సన్మానించారు. ఎండి సుకుర్, బాల కిషన్ రావు, గుంటపల్లి స్వామి, జనార్దన్, మోసీం, శ్రీధర్, జి. కిరణ్, రంజిత్, యు. దామోదర్ సత్కారం పొందారు. నరేందర్ రెడ్డిని ఫోటోగ్రాఫర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### లద్దగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ గా పట్టే కృష్ణుడు

**కోడుమూరు రూరల్ (కర్నూలు) ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కోడుమూరు మండలం లద్దగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ గా టిడిపి సీనియర్ నాయకులు పట్టే కృష్ణుడు ఎన్నికై ప్రమాణస్వీకారం చేశారు. నూతన కార్యవర్గాన్ని సీఈవో దేవ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. డైరెక్టర్లుగా గుడిసె విజయ రాముడు, సద్దల బాలరాజు కూడా ఎన్నికయ్యారు. అనంతరం పట్టే కృష్ణుడు మాట్లాడుతూ టిడిపి పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన తనకు ఈ అవకాశం కల్పించినందుకు కెడిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డికి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ద్వారా రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు విత్తనాలు సక్రమంగా అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మధు, చిల్లబండ భాష, ఓబులేసు, సుధాకర్, శంకర్, సురేష్, రేమట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఐడిసిఎంటి పనులు వేగవంతం చేయండి

**-సుడా చైర్మన్ ఆదేశం**
**-79 లక్షలతో ఆధునీకరణ, నాణ్యతపై రాజీ లేదన్న నరేందర్ రెడ్డి**



**కరీంనగర్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఐడిసిఎంటి భవనాన్ని ఆధునీకరించి ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సూచించారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి భవనాన్ని పరిశీలించిన ఆయన, పనులు తక్షణమే ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. "పదిహేను ఏళ్లుగా ఉపయోగంలేకుండా ఉన్న భవనాన్ని 79 లక్షలతో ఆధునీకరించి, పార్కింగ్, షట్టర్లు అందుబాటులోకి తీసుకురావాలి. నాణ్యత విషయంలో రాజీపడొద్దు," అని అధికారులకు స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో ఈఈ రొడ్డ యాదగిరి, డిప్యూటీ ఈఈ రాజేంద్ర ప్రసాద్, ఎఈ సతీష్, అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల ప్రతినిధుల ఎన్నిక

**అయేషా తబస్సుం, భావన విజేతలు**




**కరీంనగర్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బ్యాలెట్ పద్ధతిలో విద్యార్థినుల ప్రతినిధుల ఎన్నికలు నిర్వహించారు. బి.కాం తృతీయ సంవత్సరం విద్యార్థిని అయేషా తబస్సుం, బి.ఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని భావన విజేతలుగా ఎంపికయ్యారు. విద్యార్థినుల సమస్యలను ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తారని స్టూడెంట్ అడ్వైజరీ కమిటీ కన్వీనర్ డా. అనంతలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి పాల్గొని విజేతలను అభినందించారు. అధ్యాపకులు పర్యవేక్షించారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**- తపస్ డిమాండ్**
**-పీఆర్సీ అమలు, హెచ్‌ఎం పోస్టుల భర్తీపై ప్రభుత్వానికి విజ్ఞప్తి**




**కరీంనగర్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తపస్ సభ్యత్వ అభియాన్‌లో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు నేతృత్వంలో చిగురు మామిడి మండలంలోని పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకోకుండా ఉపాధ్యాయులను మోసం చేస్తోంది. పెండింగ్ బిల్లులు, ఐదు డీఏలు, పీఆర్సీ అమలు, అరియర్స్ చెల్లింపులు తక్షణమే జరగాలి," అని డిమాండ్ చేశారు. ఆదర్శ పాఠశాల ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు, 010 పద్ధతి ప్రకారం ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని, పదివేల హెచ్‌ఎం పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని, కోర్టు కేసులు క్లియర్ చేసి జిహెచ్‌ఎం, ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించాలని తపస్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బూట్ల పవన్ కుమార్, పి. వినయధరాజు, బోనగంటి లచ్చయ్య, శ్రీకాంత్ రావు, ముక్తి ప్రసాద్, ఆనంద్, కమలాకర్, సుమలత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ మైదానంలో అక్రమ కట్టడాల కూల్చివేత ప్రారంభం

**మున్సిపల్ సిబ్బంది చర్యలు ప్రారంభించడంతో ఉద్వేగం**



**గోదావరిఖని,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పోచమ్మ మైదానంలో మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో అక్రమ కట్టడాల కూల్చివేతలు ప్రారంభమయ్యాయి. పట్టణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా చేపట్టిన ఈ చర్యలతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# గొర్రెల, మేకల సొసైటీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

**ఎల్కతుర్తిలో బీజేపీ నేత శ్రీకాంత్ యాదవ్ డిమాండ్**



**హుస్నాబాద్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, "ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గొల్లకురుమలకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. రెండు లక్షల రూపాయల నగదు బదిలీ, ఆరు లక్షల నష్టపరిహారం వంటి హామీలు 20 నెలలుగా అమలుకాకుండా ఉన్నాయి," అని విమర్శించారు. గ్రామాల్లో గొర్రెలు, మేకల పెంపకదారుల సహకార సంఘాల ఎన్నికలు సంవత్సరాలుగా జరగకపోవడం వల్ల సొసైటీలు కుంటుపడుతున్నాయని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. కొత్త సభ్యత్వాల నమోదు ద్వారా సంఘాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. జీవాలకు సరిపడే మందులు, వ్యాక్సిన్లకు నిధులు కేటాయించాలని, గ్రామస్థాయిలో జీవోలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. "గొల్లకురుమలను చిన్నచూపు చూడకుండా, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. హామీలు నెరవేర్చకపోతే ఊరుకోము," అని హెచ్చరించారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీకి డెడ్ బాడీ ఫ్రీజర్ బహూకరణ

**-పద్మశాలి పొదుపు సంఘం సేవా దృక్పథం అభినందనీయం**
**- కమిషనర్ మల్లికార్జున్**



**హుస్నాబాద్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పద్మశాలి బంధుమిత్ర పొదుపు సంఘం ఆధ్వర్యంలో 1 లక్ష విలువైన డెడ్ బాడీ ఫ్రీజర్‌ను హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌కు బహూకరించారు. అంత్యక్రియల సమయంలో ప్రజలకు ఉపయోగపడేలా ఈ ఫ్రీజర్‌ను అందజేయడం అభినందనీయం అని జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ కేడం లింగమూర్తి ప్రశంసించారు. "పొదుపు చేసిన నిధులను విందులు, విహారయాత్రల కోసం కాకుండా ప్రజల అవసరాలకు వినియోగించడం గొప్ప ఉదాహరణ," అని లింగమూర్తి పేర్కొన్నారు. కమిషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ, అవసరమున్నవారు మున్సిపాలిటీని సంప్రదించాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు కోమటి సత్యనారాయణ, అధ్యక్షులు చిప్ప ప్రభాకర్, మండల అధ్యక్షులు బూర్ల రాజయ్య, కార్యదర్శి కొండ సతీష్, కోశాధికారి వెలదండి లక్ష్మీపతి, ఉపాధ్యక్షులు దూడం నాగభూషణం, చింతకింది శ్రీనివాస్, కొత్తకొండ స్వామి, పంతం కన్యాకుమారి, చిప్ప రాజేశం, బొడ్డు రాజేశం, వెలుదండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై బీజేపీ విమర్శలు

**రైతులకు ఎరువుల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని దుబాల శ్రీనివాస్ ఆరోపణ**



**కరీంనగర్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వానాకాలం సాగు కోసం యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "రైతులు అరగోస పడుతున్నా ప్రభుత్వం స్పందించటం లేదు. బ్లాక్ మార్కెట్ దళారులు రెచ్చిపోతున్నారు. నిలువు దోపిడీ జరుగుతోంది," అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అవసరమైన యూరియా కోటాను సమయానికి అందజేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం సరఫరాలో నిర్లక్ష్యం చూపుతోందని అన్నారు. "యూరియా కొరతపై కేంద్రాన్ని బద్నాం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వ్యూహం. రామగుండం ఎరువుల కర్మాగార పునరుద్ధరణతో కేంద్రం చర్యలు తీసుకుంటోంది," అని తెలిపారు. "రైతుల గోసను రాజకీయంగా వాడుకోకుండా, తక్షణమే సరిపడా యూరియా అందించేందుకు చర్యలు తీసుకోవాలి," అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ముత్యాలమ్మ బోనాల ఉత్సవంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు

**అమ్రాబాద్ మండలంలో భక్తిశ్రద్ధతో నిర్వహణ**

**అమ్రాబాద్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాన్ననూరు గ్రామంలో ముత్యాలమ్మ బోనాల ఉత్సవంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, సతీమణి డాక్టర్ అనురాధ పాల్గొన్నారు. భక్తిశ్రద్ధతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి






**-మల్లు లక్ష్మి ఐద్వా రాష్ట్ర కార్యదర్శి**

**తిప్పర్తి, ఆగస్టు 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తిప్పర్తి మండల కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి స్మారక భవనంలో ఐద్వా జిల్లా స్థాయి శిక్షణ తరగతులు మంగళవారం నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి గారు మాట్లాడుతూ ప్రతిరోజు ఎక్కడో ఒకచోట మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైపోయాయి మహిళలను నేటి ఆధునిక సమాజంలో కూడా వంటింటికి పరిమితం చేయాలన్న ఆలోచనలో ఈ సమాజం ఉందని ముఖ్యంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి మహిళల పైన దాడులు అత్యాచారాలు హత్యలు రోజు-రోజుకి పెరిగిపోతున్నాయి మహిళలని మగవారి బానిసలుగా చూస్తున్నారే తప్ప ఈ సమాజం అభివృద్ధిలో భాగ్య స్వామిని చేయడం లేదు బిజెపి ప్రభుత్వం మత రాజకీయాలతోటి మహిళలని అంటరానివారు గా ఈ సమాజానికి దూరంగా నెట్టు వేయడం జరుగుతుంది కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఎక్కువ శాతం మహిళలని వివస్త్రను చేసి ఊరేగింపులు చేస్తున్న ఘటనలు చూస్తున్నాం ప్రభుత్వాలు మహిళల పట్ల చిన్నచూపు చూడడంతో మహిళలు వెనుక పాటకు గురవుతున్నారు ఈ సమాజానికి పురుషుడు కంటే మహిళను ముఖ్యమని గుర్తించాలి తను ఏ రకమైనటువంటి వృత్తిలోనైనా రాణించడంలో ముందుంటుంది అలాంటి మహిళలను పాతకాలపు మతాచారాలను ముందుకు తీసుకొచ్చి మహిళలని చిన్నచూపు చూస్తున్న ఈ ప్రభుత్వానికి ఐద్వా మహిళా సంఘం సరియైన గుణపాఠం చెప్తుందని ఇకనైనా మహిళలకు రక్షణగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని, ప్రజాప్రతినిధులు మహిళల పట్ల ప్రవర్తనలు మార్పు రాకపోతే రానున్న కాలంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని వారన్నారు .

ఐద్వా నల్గొండ జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఐద్వా శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతున్నాయని ఈ శిక్షణ తరగతుల్లో మహిళల పట్ల జరుగుతున్నటువంటి దాడులను ఎలా ఎదుర్కోవాలి సంఘం బలోపేతం కోసం ఎలా ఉండాలి రానున్న కాలంలో మహిళ లను చైతన్యవంతం చేయడం కోసం నిర్వహించే ఈ క్లాసులు ఉపయోగపడతాయని ఇలాంటి క్లాసులు నిర్వహించడం ద్వారా మహిళలు మూఢత్వాన్ని ,మూఢ నమ్మకాలని వీడి చైతన్యవంతులై వారి కుటుంబాలని అభివృద్ధి పథంలో నడిపించడం కోసం మహిళ ముందు భాగంలో ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి ,జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ ,జిట్టా సరోజ, నిమ్మల పద్మ ,జిల్లా నాయకురాలు తుమ్మల పద్మ , సిహెచ్ నాగమణి ,పాదూర్ గోవర్ధన్, షేక్ సుల్తానా ,కారం పూడి ధనలక్ష్మి, దామెర లక్ష్మి ,ఐద్వా తిప్పర్తి మండల కార్యదర్శి జంజారాల ఉమా, అధ్యక్షురాలు మాలే భార్గవి ,నాయకురాలు అరుణ ఊర్మిళ, పోకల ఝాన్సీ ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# దానంతో మంత్రి పొన్నం చర్చలు



**బంజారా హిల్స్, ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వెనుకబడిన సంక్షేమ తరగతుల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇందిరమ్మ ఇళ్లపై చర్చలు జరిపారు. బంజారాహిల్స్ లోని దానం నాగేందర్ నివాసానికి మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం విచ్చేసి గురుబ్రహ్మ నగర్, దుర్గాభవాని నగర్ లలో నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.


# న్యూ నరసింహ నగర్ కాలనీ వీధుల్లో ఘనంగా శ్రీకృష్ణ భగవానుల వారి పల్లకి సేవ...





**మల్లాపూర్, ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మల్లాపూర్ లోని న్యూ నరసింహ నగర్ కాలనీ వీధుల్లో శ్రీకృష్ణ భగవానుల వారి పల్లకి సేవ మరియు ఊరు ఎరిగింపు కార్యక్రమము ఘనంగా జరిగింది. ఆద్యంతం భక్తుల కోలాహలముతోను కోలాటములతోను, భక్తి పాటలుతోను భగవద్గీత శ్లోకముల పట్టణముతో అత్యంత ఆనందకరంగా కొనసాగినది. ప్రజలందరూ శ్రీకృష్ణ భగవానుల వారి పల్లకి ముందు నీళ్లు ఆరబోసి స్వాగతం పలికి కొబ్బరికాయలతోను అగరుబత్తీలు, హారతి కర్పూరము, పూలు పండ్లు సమర్పించి భక్తితో నమస్కరించి స్వయంగా వారి భుజస్కందాలపై పల్లకిని మోసి ఆనందంతో గడిపారు. ఇదిలా ఉండగా ఉదయం సాయంత్రం శ్రీకృష్ణ భగవానుని పూజా కార్యక్రమం, భగవద్గీత గ్రంథ పఠనము, ఆధ్యాత్మిక సత్సంగములతో పూజలు ఘనంగా జరిగింది.

# పాపన్న ఆశయాలతో బహుజనుల లక్ష్యం రాజ్యాధికారం



**సైదాపూర్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని బహుజనుల అంతిమ లక్ష్యం రాజ్యాధికారమే కావాలని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో సర్వాయిపేట గ్రామంలోని చారిత్రక కొమ్ముగుట్ట అభివృద్ధికి 4.75 కోట్ల నిధులు కేటాయించారు. పాపన్న విగ్రహం నిర్మాణంతో పాటు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు కల్పించనున్నట్లు తెలిపారు.

# ప్రాథమిక కేంద్రాల్లో ప్రసవాలు పెంచాలి

**-కలెక్టర్ పమేలా**

**-ఆరోగ్య మహిళ రెండో దఫా స్క్రీనింగ్ ప్రారంభించండి**




**కరీంనగర్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రభుత్వ మందులపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరిగిన వైద్యారోగ్య సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆరోగ్య మహిళ స్క్రీనింగ్ రెండో దశ ప్రారంభించాలని, బిపి -షుగర్ బాధితులకు ఉచిత మందులు అందించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించారు. గర్భిణీలకు నాలుగు వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగాలన్నారు. టీబీ పరీక్షలు పెంచాలని, బరువు తక్కువ పిల్లలను ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలని సూచించారు. మెహతాజ్ ఖానా పిహెచ్సి వైద్యుల సేవలను అభినందించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సనా, సాజిత తదితరులు పాల్గొన్నారు.

# బాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అంబర్ పేట్ నియోజకవర్గ కన్వీనర్ గా అచ్చిని రమేష్ ...




**అంబర్పేట్, ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్** బాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అంబర్ పేట్ నియోజకవర్గ కన్వీనర్ గా అచ్చిని రమేష్ ను నియమించారు. ఈ మేరకు సమితి కేంద్ర కమిటీ సభ్యులు నాయిని బుచ్చి రెడ్డి, ఆలే భాస్కర్ నియమ లేఖను అంధచేసారు. అతి త్వరలో జరగనున్న గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు జి.ఆనంద్ గౌడ్, వైకుంటం, గోవర్ధన్ రెడ్డి, చుక్కా జగన్, వెంకటేష్ దయాళ్, ఎస్.వెంకట్ స్వామి గౌడ్, జీ.శ్రీను, సురేష్ గౌడ్, డి.రమేష్, బి.రాజు, ఆర్‌బిఐ రమేష్, ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మెనూ పాటించాలి

**-కలెక్టర్ పమేలా**

**-నాణ్యమైన భోజనం, అదనపు గదుల ప్రతిపాదనలు పంపండి**



**కరీంనగర్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను కచ్చితంగా పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. చింతకుంట మండలంలోని శాంతినగర్ పాఠశాలను సందర్శించిన ఆమె, తరగతి గదులు, భోజనం, బోధన సామగ్రి, రీడింగ్ కార్నర్‌ను పరిశీలించారు.విద్యార్థుల అభ్యాస స్థాయిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఆమె వెంట ఎంఈఓ ఆనందం, హెచ్‌ఎం గౌస్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# గోదావరి గోస కనబడట్లేదా

**పుట్ట మధూకర్**

**పార్వతీ బ్యారేజీ వద్ద నీటి వృధాపై తీవ్ర విమర్శలు**





**మంథని,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** గోదావరి నదిలో లక్షల క్యూసెక్కుల నీళ్లు సముద్రంలో కలుస్తున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకమని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సిరిపురం వద్ద పార్వతీ బ్యారేజీని "గోదావరి విలాపం" పేరుతో సందర్శించిన ఆయన, "అప్పుడు ఆనకట్టలు కట్టలేకపోయారు ఇప్పుడు నీళ్లు ఆపలేరు" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై కాంగ్రెస్ విషం చిమ్ముతోందని ఆరోపించారు. పార్వతీ బ్యారేజీకి ఇబ్బంది లేకపోయినా గేట్లు ఎత్తి నీటిని వృధా చేయడంపై సమాధానం ఇవ్వాలన్నారు. నీటిని నిల్వ చేస్తే రైతులకు, మత్స్యకారులకు, భూగర్భ జలాల పెరుగుదలతో ప్రజలకు ఎంతో ఉపయోగమని తెలిపారు. బిక్కుబిక్కుమంటూ సురక్షిత ప్రాంతాలకు లంకల వాసులు

# పడవల్లో సురక్షిత ప్రాంతాలకు వెళ్తున్న లంక వాసులు

**తుళ్లూరు ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కృష్ణానదికి వరద హెచ్చరికల నేపథ్యంలో లంక గ్రామాలు బిక్కుబిక్కుమంటున్నాయి. మంగళవారం రాత్రికి కృష్ణానదికి 5 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుందన్న ప్రచారంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. వరద ప్రమాదం దష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తుళ్లూరు తహశీల్దార్ హరిబాబు, సిఐ శ్రీనివాసరావు రాయపూడి లంకకు వెళ్లి రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. రాయపూడి లంకలో సుమారు 140 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వీరిని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించడంతో పడవల్లో సురక్షిత ప్రాంతాలకు తరలివెళుతున్నారు. ఉద్ధండరాయునిపాలెం, తాళ్లాయపాలెం, వెంకటపాలెం లంకల్లో నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

# ఎరువుల కొరతపై కేంద్ర మంత్రితో బీఆర్ఎస్ ఎంపీల భేటీ

**రైతుల సమస్యలపై జితేంద్ర సింగ్‌కు వినతిపత్రం**



**న్యూఢిల్లీ,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణలో నెలకొన్న ఎరువుల కొరతపై కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో ఎంపీలు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌ను కలిశారు. రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడినా ఎరువులు అందక ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కొందరు కాంగ్రెస్ ప్రభుత్వ తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, కేంద్ర మంత్రికి ఆధారాలతో వినతిపత్రం సమర్పించారు. సమావేశంలో సురేష్ రెడ్డి, శ్రవణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ బోనాల ఉత్సవంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు

**-మాధవానిపల్లిలో భక్తిశ్రద్ధతో దర్శనం**



**అమ్రాబాద్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మాధవానిపల్లి గ్రామంలో జరిగిన ముత్యాలమ్మ బోనాల ఉత్సవంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, సతీమణి సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధ పాల్గొన్నారు. ముత్యాలమ్మ, బోనాలు, బొడ్రాయిని భక్తిశ్రద్ధతో దర్శించుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో పీడీఎస్యూ రాష్ట్ర మహాసభలు

నవంబర్ మూడవ వారంలో 23వ మహాసభలు



**కరీంనగర్, ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విద్యార్థి హక్కుల కోసం పోరాటానికి మరో మైలురాయి కానున్న ఖమ్మం జిల్లా. నవంబర్ మూడవ వారంలో పీడీఎస్యూ రాష్ట్ర 23వ మహాసభలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా తెలిపారు. విద్యారంగాన్ని ప్రైవేటీకరించేందుకు కేంద్రం, రాష్ట్రాలు కుట్రపూరిత చర్యలు తీసుకుంటున్నాయని విమర్శించారు. స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, విద్యాసంస్థల బలోపేతానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్పందన లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అక్రమ మదర్సాపై చర్యలు తీసుకోవాలి

శ్రీరాములు

ఏసిపి హామీతో ధర్నా విరమణ






**బాలాపూర్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సుల్తాన్‌పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సాను తొలగించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నేత అందెల శ్రీరాములు స్థానిక హిందువులతో కలిసి ధర్నా చేపట్టారు. గతంలో అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ధర్నా స్థలానికి చేరుకున్న ఏసిపి జానకిరామ్ రెడ్డి, చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కాషాయ శ్రేణులు ధర్నాను విరమించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, మున్సిపల్ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీపై కాంగ్రెస్ ఎంపీల ఢిల్లీ పర్యటన

క్రిటి ఆజాద్‌ను కలిసిన మల్లురవి, వంశీకృష్ణ, చామల కిరణ్, అనిల్ యాదవ్



**న్యూఢిల్లీ,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నేతృత్వంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటరీ ఫెర్టిలైజర్స్ కమిటీ ఛైర్మన్ క్రిటి ఆజాద్‌ను కలిశారు. రాష్ట్ర రైతులు తీవ్ర యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, కేంద్రం తక్షణమే కేటాయించిన యూరియాను పంపించాలని డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కల నాటింపు

వాసవి శాతవాహన క్లబ్ ఆధ్వర్యంలో వైశ్యభవన్‌లో కార్యక్రమం



**కరీంనగర్, ఆగస్టు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వాసవి శాతవాహన క్లబ్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వైశ్యభవన్‌లో మొక్కల నాటింపు కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు ఎలగందుల మునీందర్ మాట్లాడుతూ "పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటితే, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించగలమని" అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, యువత, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఉస్మానియా నుంచి అల్లే నాగయ్యకు పీహెచ్.డి

దాశరథి రంగాచార్య సాహిత్యంపై సమగ్ర పరిశోధన



**వంగూరు,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగాపూర్ గ్రామానికి చెందిన అల్లే నాగయ్య ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తెలుగు విభాగంలో పీహెచ్.డి పట్టా పొందారు. "దాశరథి రంగాచార్య జీవితము సాహిత్యము: సమగ్ర పరిశీలన" అనే అంశంపై డాక్టర్ జ్యోత్స్న ప్రభ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ప్రాథమిక విద్యను రంగాపూర్‌లో, ఇంటర్ కల్వకుర్తిలో, డిగ్రీ ప్రాచ్య కళాశాలలో, ఎంఎ ఉస్మానియా ఆర్ట్స్ కళాశాలలో పూర్తి చేసిన నాగయ్య, అల్లే బాలస్వామి -లక్ష్మమ్మ దంపతుల ఏకైక కుమారుడిగా ఉన్నత విద్యలో విశేషంగా రాణించారు.

# ఎలిగేడు ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

ఇందిరమ్మ మోడల్ ఇండ్ల పనులపై సమీక్ష



**ఎలిగేడు,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జడ్పీ సీఈవో నరేందర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటర్ జాబితా, పీఏఐ, శానిటేషన్, ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరరావు, ఎంపీఓ కృష్ణ, ఏపీవో సదానందం, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియాను సాగుకే వినియోగించాలి -కలెక్టర్ దీపక్

అక్రమ రవాణాపై కట్టుదిట్టు చర్యలు



**మంచిర్యాల,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లాలో యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, పంట సాగుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించకూడదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హెచ్చరించారు. కోటపల్లి మండలంలో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఏసీపీ వెంకటేశ్వర్లుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో 2,500 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయని, రైతులకు రాయితీ ధరకు బస్తాలు అందిస్తున్నామని తెలిపారు. అక్రమ రవాణా నివారణకు టాస్క్‌ఫోర్స్ చర్యలు కొనసాగుతున్నాయని, 14వ తేదీన 6ఎ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. మినీ యూరియా పిచికారి కోసం చెన్నూర్‌లో డ్రోన్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# ఫోటోగ్రాఫర్లకు ఘన సన్మానం

ఫోటోలు మధుర జ్ఞాపకాల ప్రతిరూపం- అజయ్ వర్మ



**కరీంనగర్,ఆగస్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్ ఫోటో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. అకాడమీ అధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు సొల్లు అజయ్ వర్మ మాట్లాడుతూ, "ఫోటోలు క్షణాల్లో కళాత్మకంగా బంధించాల్సిన నైపుణ్యం. అవే మన గతాన్ని గుర్తు చేసే మధుర జ్ఞాపకాలు," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి సంపత్ కుమార్, శానగొండ వాసు, బండ రమణారెడ్డి, అనుప్, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్థించే పెదవులకన్నా.. సహాయం చేసే చేతులు మిన్న

డా.నిచ్చనమెట్లరాజేంద్రప్రసాద్



**పాలమూరు , ఆగస్టు 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
లోకంలో ఇతర జీవులతో పోలిస్తే- ఆపదలో ఉన్న సాటి వారికి సాయం చేసే గొప్ప మనసు మనిషికి మాత్రమే ఉంటుంది. అందుకే 'ప్రార్థించే పెదవులకన్నా, సహాయం చేసే చేతులు మిన్న' అని మదర్ థెరెసా అన్నారు అని సేవాభూషణ్ అవార్డు గ్రహీత డా.నిచ్చనమెట్లరాజేంద్రప్రసాద్ అన్నారు . మనిషికి మానవతాకోణం ఆవశ్యకతను చాటడానికి ఐక్యరాజ్యసమితి 2009 ఆగస్టు 19 నుంచి ప్రపంచ మానవతా దినోత్సవానికి శ్రీకారం చుట్టింది. ప్రపంచ మానవతా దినోత్సవమును పురస్కరించుకొని పాలమూరుకు చెందిన సేవాభూషణ్ అవార్డు గ్రహీత డా.నిచ్చనమెట్లరాజేంద్రప్రసాద్ మాట్లాడుతు, సాటిమనిషికి స్వార్థం లేకుండా సహాయం చేయడంలోనే నిజమైన ఆనందం అనేది ఉంటుంది. అదేవిదంగా సహాయం అనేది అన్ని వున్నవారి కంటే నిజంగా లేనివారికి లబ్ది చేకూరాలని,మనిషికి ముఖ్యంగా కావాల్సింది కుదు,గూడు,గుడ్డ. అయితే మొదటగా మనిషి జీవించాలంటే ఆరోగ్యంగా ఉండాలి. అలా ఉండాలంటే ఆహారం ( అన్నం ) కావాలి. అలాంటి ఆహారంను స్వయంగా మా ఇంట్లో మా అమ్మగారు చేసిన మా ఇంటి వంటగా రైల్వేస్టేషన్, బస్టాండ్, ఆసుపత్రులు మరియు రహదారుల వెంబడి ఆకలితో వున్నవారికి రాత్రి సమయంలో అందించడం జరుగుతుంది. కరోనా సమయంలో నిత్యము సాయంత్రం వెల ఆహారం మరియు నీటిని అందించడం జరిగింది. ఆ సమయంలో చాలా మంది బయటికి రావాలంటే బయపడేవారు. అ సమయంలో డబ్బు పెడితే కూడా బయట సరిగా ఏమి దొరికేవి కావు. ఇక రెండవది గూడు విషయానికి వస్తే, గూడు గురించి నేనేమీ చెప్పలేను. ఎందుకంటె అలాంటి గుడును అందించాలంటే కొన్ని నియమ నిబంధనలు ఉంటాయి. మూడవది గుడ్డ విషయానికి వస్తే,ఇక మేము కొందరికి చీరలు, పంచలు, దుప్పట్లు, టవల్స్ తో పాటు చెప్పులుమరియు గొడుగులు కూడా ఇవ్వడం జరిగింది. మనము ఎంత మంచిగా లేనివారికి సహాయం చేసిన కొందరి ద్వారా విమర్శలను తప్పక ఎదుర్కోవలసి వస్తుంది. నేను చెప్పేది ఒకటే విమర్శలకు అసలు విసిగిపోరాదు. అలాంటి విమర్శలను/ మాటలను పూలబాటగా చేసుకొని ముందుకు నడవాలి. విమర్శించే వారు కొంతమందే వుంటారు మరి ఆనందపడేవారు ఎందరో ". ఆలోచించండి. ఈ కార్యకమాలతో పాటు ఎండాకాలం మజ్జిగను అందించడం, పాఠశాల విద్యార్థినివిద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ ను, పెన్నులను అదేవిదంగా అంగన్వాడీ కేంద్రం లోని పిల్లలకు అక్షరమాల పఠాలను అందించడం జరిగిందని గోశాలలో గోవులకు గోగ్రాసమును అందిస్తూ గోసేవ చేసుకోవడం... గతములో "ఒక చేతితో ఇచ్చింది మరోచేతికి తెల్వరాదు " అని చెప్పేవారు. ఇప్పుడు చేసిన ప్రతి విషయాన్నీ నల్గురికి చెప్పుకునేల అయినదని,ప్రతిఒక్కరు మనకు ఉన్నదానిలో నుంచి కాసింత వస్తురూపములో లేనివారికి అందించగలరని ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ చెప్పడం జరిగింది.

# వనపర్తి లో ఘనంగా బోనాల పండుగ .

**వనపర్తి,ఆగస్టు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం బోనాల (పోచమ్మ పండగ) పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ప్రతి శ్రావణమాసంలో మఖ కార్తె ప్రారంభం అయిన తర్వాత ప్రతి మంగళ, శు క్రవారాలలో బోనాలు సమర్పిస్తారు.మొదటి బోనమును దేవాలయ వంశంపార పర్య ధర్మకర్తలు



చుక్క సత్యం కుటుంబ సభ్యులు మొదట సర్కార్ బోనంను పోచమ్మ తల్లికి సమర్పిస్తారు. అనంతరం పట్టణ ప్రజలు పోచమ్మ తల్లిని దర్శించుకుంటారు. మహిళలు, చిన్నారులు ఉదయమే తల స్థానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి బోనం కుండకు పసుపు, కుంకుమ, వేపమండలతో అలంకరించి, నైవేద్యము వండి అలంకరించిన బోనం కుండలో పెట్టి తలపై పెట్టుకుని డప్పు వాయిద్యాల మధ్య కుటుంబ సభ్యులు, కాలనీవాసులు ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ దేవాలయంలో పోచమ్మ తల్లికి బోనం, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాపాపలను చల్లగా చూడాలని తల్లిని వేడుకున్నారు.

# ఏసీబీ వలలో తహసీల్దార్, సర్వేయర్






**-జెండర్ సవరణకు లక్ష లంచం డిమాండ్ -అరెస్ట్**

**ఆమనగల్లు, ఆగస్టు 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు తహసీల్దార్ సి.హెచ్. లలిత, సర్వేయర్ కోట రవి లంచం కేసులో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో చిక్కారు. భూమి పట్టాదారు పాసుపుస్తకంలో జెండర్ సవరణకు లక్ష రూపాయలు డిమాండ్ చేసిన వీరిని ఏసీబీ అధికారులు మంగళవారం దాడి చేసి అరెస్టు చేశారు. హైదరాబాద్ రేంజ్-2 ఏసీబీ డీఎస్పీ జి. శ్రీధర్ వెల్లడించిన వివరాల ప్రకారయ ఆమనగల్లు మండలానికి చెందిన రైతు తన పట్టాదారు పాసుపుస్తకంలో జెండర్ సవరణ కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. మొదట తహసీల్దార్ లలిత రూ.50 వేల లంచం అడగగా, గత నెల 29న ధరణి ఆపరేటర్‌కు ఆ మొత్తం చెల్లించాడు. అయినా పని పూర్తి కాలేదు. వారం రోజుల తరువాత మళ్లీ విచారణ జరిపితే, "మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి" అని తహసీల్దార్ సూచించారు. దరఖాస్తు ప్రయత్నంలో సర్వర్ సమస్యల కారణంగా పని పూర్తికాకపోవడంతో రైతు మళ్లీ సంప్రదించాడు. ఈసారి తహసీల్దార్ లలితతో పాటు సర్వేయర్ కోట రవి కూడా రంగంలోకి దిగి చెరో రూ.50 వేలు చొప్పున మొత్తం లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో విసిగిపోయిన రైతు ఏసీబీకి ఫిర్యాదు చేశాడు. ఏసీబీ సూచన మేరకు రైతు సంభాషణల రికార్డులు సహా పలు ఆధారాలను సమర్పించాడు. ఆధారాలు దొరకడంతో మంగళవారం ఉదయం ఏసీబీ డీఎస్పీ శ్రీధర్, సీఐలు గౌస్ ఆజాద్, మధుసూధనరెడ్డి నేతృత్వంలో 14 మంది సిబ్బంది కందుకూరు ఆర్డీవో జగదీశ్వరరెడ్డి సమక్షంలో ఆమనగల్లు తహసీల్దార్ కార్యాలయంపై దాడి చేశారు. అనంతరం లలిత, రవిలను విచారించి అరెస్టు చేశారు. "బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేశాం. వారిని హైదరాబాద్ ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తాం" అని డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం కోరితే వెంటనే 1064 నంబరుకు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ నిర్వహించిన ఆర్.కేసేవా ఫౌండేషన్



**దేవరకొండ,ఆగష్టు 19. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక సూచనల మేరకు పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో మహిళ పోలీసుల కు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం ను ఆర్ కే సేవా ఫౌండేషన్ ఉప అధ్యక్షులు కరాటే మాస్టర్ శ్రీను మంగళవారం నిర్వహించారు ఆర్. కే. సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ పాల్గొని,ఎస్ ఐ లుమౌనిక సాలకమ్మ కు కృతజ్ఞతలు తెలిపి, వారి సమక్షంలో ఇటీవల విడుదల అయిన కూలి సినిమాలో ఫైటర్ పేరు తెచ్చుకున్న జాగటి ఆకాష్ మరియు ఇండియా నేపాల్ టి20 క్రికెట్ టోర్నమెంట్లో ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు పొందిన వెంకటేష్ ను సన్మానం చేశారు.అనంతరం ట్రైనింగ్ వచ్చిన మహిళా పోలీసుల కు ఫౌండేషన్ వారు పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, ఉమేర్,మాకబుల్, టీ ప్రతాప్,గుండాల వెంకట్,అంజి,శివ రామరాజు, కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆకులమైలారం మాలగూడ ముద్దుబిడ్డ ఉపరాష్ట్రపతి అభ్యర్ధిగా..!

## -ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా... కందుకూరు ముద్దుబిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డి

- -ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- -జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం....
- -కందుకూర్ మండలం ఆకుల మైలారం మాలగూడ పరిధిలో వ్యవసాయ భూమిలో సుదర్శన్ రెడ్డి ఇల్లు
- -ప్రస్తుతం బంజారాహిల్స్ లో నివాసం ఉంటున్న సుదర్శన్ రెడ్డి

**మహేశ్వరం,ఆగష్టు 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం ఆకుల మైలారం గ్రామపంచాయతీ పరిధి మాలగూడ గ్రామానికి చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి,... ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ఉపరాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డిని అధికారికంగా ప్రకటించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మీడియాకు వెల్లడించారు జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం అని తెలియజేశారు మల్లికార్జున కరిగే మీడియాతో మాట్లాడుతూ.. జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నికవ్వడం హర్షనీయమని సుదర్శన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండలం ఆకుల మైలారం గ్రామపంచాయతీ పరిధి మాలగూడ గ్రామానికి చెందినవారు అని మరియు మాల కూడా పరిధిలో వ్యవసాయ భూమిలో ఇల్లు ఉంది అని తెలియజేస్తూ ప్రస్తుతం బంజారాహిల్స్ లో నివాసం ఉంటున్న సుదర్శన్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ నుండి న్యాయ విద్య పూర్తి చేసి న్యాయ వృత్తిలో అడుగుపెట్టారు అని తెలియజేశారు 2005లో గుహ హార్ట్ హైకోర్టు న్యాయమూర్తిగా అనంతరం 2007లో సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులయ్యారు, 2011లో పదవి విరమణ అనంతరం గోవా రాష్ట్రంలో తొలి లోకాయుక్తగా పనిచేశారని సామాజిక న్యాయం బలహీన వర్గాల హక్కుల పరిరక్షణలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని ప్రోగేసీవ్ జూరెస్టుగా పేరు పొందిన సుదర్శన్ రెడ్డి అని తెలియజేయడం జరిగింది మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కేంద్రంలో అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకోవడం జరుగుతుంది మన తెలంగాణ నుండి ముఖ్యంగా.. కందుకూరు మండలం ఆకుల మైలారం మాలగూడ గ్రామానికి చెందిన వ్యక్తి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా... నియమితులైన సందర్భంగా... మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించడం జరిగింది


సుదర్శన్ రెడ్డి... 1946 జూలై 8న ఓ సాధారణమైన రైతు కుటుంబంలో ఆయన జన్మించారు 1971లో హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీలో. లా పూర్తి చేశారు లీడర్ గా పని చేసిన ఆయన 1990లో ఓయూ లీగల్ అడ్వైజర్ గా ఉన్నారు. తమ గ్రామస్తుడు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్నికవ్వడంపై ఆకుల మైలారం మాలగూడ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో సంబరాలు చేసుకోవడం జరుగుతుంది.








ఆకులమైలారం మాలగూడ సొంత గ్రామం



ఆకుల మైలారం మాలగూడ పరిధిలో వ్యవసాయ పొలంలో సొంతిల్లు

# ఊచకోత.. 52 మందిని నరికి చంపిన తిరుగుబాటుదారులు



కాంగో ఆగస్టు 19( నీలగిరి ఎక్స్ ప్రెస్)
మధ్య ఆఫ్రికా దేశమైన కాంగో లో దారుణం చోటు చేసుకుంది. తిరుగుబాటుదారులు నరమేధం సృష్టించారు. నిద్రలో ఉన్న సివిలియన్లను లేపి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికిచంపారు. ఈ ఊచకోతలో 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) ఈ ఊచకోతకు పాల్పడినట్లు పేర్కొంది. సైన్యం చేతిలో ఎదురైన పరాభవానికి ప్రతీకారంగానే ఈ దారుణానికి ఒడిగట్టినట్టు స్థానిక అధికారులు పేర్కొన్నారు.ఈ నెల 9 నుంచి 16వ తేదీ మధ్య తూర్పు కాంగోలోని బెనీ , లుబెరో ప్రాంతాల్లో ఈ దాడులు జరిగినట్లు స్థానిక అధికారులు తెలిపారు. 'నిద్రపోతున్న నివాసితులను లేపి ఓ చోటకు చేర్చారు. వారందరినీ తాళ్లతో కట్టేసి వేట కొడవళ్లు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారు. ఈ ఊచకోతలో మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది పౌరులు మరణించారు. బాధితుల్లో పిల్లలు, మహిళలు ఉన్నారు. కొందరిని ఇళ్లలోనే గొంతుకోసి హతమార్చారు. అనేక ఇళ్లకు నిప్పు పెట్టారు' అని లుబెరోలోని బాపెరే సెక్టార్ అధిపతి మెకైర్ సివికునులా తెలిపారు. ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య మరింత ఎక్కువగానే ఉంటుందని స్థానిక మీడియా పేర్కొంది. కాగా, జులై చివరిలో తూర్పు కాంగోలోని ఓ క్యాథలిక్ చర్చిపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు.

# అది ఫేక్ యాప్.. బీ కేర్‌ఫుల్..

## -బలగాలకు సీఆర్పీఎఫ్ అలర్ట్



న్యూఢిల్లీ ఆగస్టు 19( నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఒక ఫేక్ యాప్ విషయంలో 'సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ అప్రమత్తమైంది. సీఆర్పీఎఫ్‌కు చెందిన ప్రామాణిక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ఒకదాన్ని అనుకరించేలా ఆ యాప్ ఉందని తెలిపింది. సిబ్బంది వ్యక్తిగత, సంస్థాగత వివరాలను తస్కరించేలా ఆ యాప్ ఉందని, అది భద్రతాపరంగా తీవ్రమైన ముప్పును కలిగించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలని మొత్తం 3.25 లక్షల మంది సిబ్బందికి సీఆర్పీఎఫ్ సూచించింది.'సంభవ్ అప్లికేషన్ రైటర్' పేరిట ఓ యాప్‌పై వాట్సాప్, యూట్యూబ్ సహా ఆయా ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలలో ప్రచారం జరుగుతోందని సీఆర్పీఎఫ్ ఐటీ విభాగం అడ్వైజరీ జారీ చేసింది. ఆ అప్లికేషన్‌ను తాము రూపొందించలేదని, వినియోగానికి కూడా సిఫార్సు చేయలేదని ఓ అధికారి తెలిపారు. ఆన్‌లైన్ ప్లే స్టోర్‌ల నుంచి దాన్ని తొలగించాలని ప్రభుత్వ సైబర్ భద్రతాసంస్థలను కోరినట్లు ఆయన వెల్లడించారు.సీఆర్పీఎఫ్ సంభవ్' పేరిట అసలైన యాప్ వినియోగంలో ఉంది. బలగాలు, ఇతర సిబ్బంది తమ వేతనాలు, సెలవులు, బదిలీలకు అర్హత వంటి వ్యక్తిగత, అడ్మినిస్ట్రేటివ్ వివరాలను పరిశీలించేందుకు దాన్ని ఉపయోగిస్తారు. అయితే 'సంభవ్ అప్లికేషన్ రైటర్' పేరిట చక్కర్లు కొడుతున్న నకిలీ యాప్.. సిబ్బందికి ఉపయుక్తంగా ఉంటుందని చెబుతూ వారి వివరాలు అడుగుతోందని సీఆర్పీఎఫ్ తన అడ్వైజరీలో పేర్కొంది. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# ముంబైలో భారీ వర్షం..

## ఆలస్యంగా నడుస్తున్న 250 విమానాలు..
## పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు



న్యూఢిల్లీ ఆగస్టు 19( నీలగిరి ఎక్స్ ప్రెస్)
దేశ ఆర్థిక రాజధాని ముంబై లో మంగళవారం కూడా భారీ వర్షం కొనసాగింది. కుండపోత వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా పాఠశాలలు, కళాశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సెలవు ఇచ్చారు. కొనసాగుతున్న భారీ వర్షం నేపథ్యంలో ప్రైవేటు సంస్థలు కూడా తమ ఉద్యోగులకు ఇంటి నుంచి పనిచేసే అవకాశం కల్పించాలని సూచించారు.ఆర్థిక రాజధానిలో నిరంతరాయంగా కొనసాగుతున్న కుండపోత వర్షంతో జనజీవనం స్తంభించిపోయింది. విమాన రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్ రాడార్ డేటా ప్రకారం.. దాదాపు 250 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబై ఎయిర్‌పోర్ట్‌నుంచి బయల్దేరే దాదాపు 155 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబైకి వచ్చే విమానాలు కూడా ఆలస్యం అవుతున్నాయి. దీంతో పలు ఎయిర్‌లైన్స్ తమ ప్రయాణికులకు ట్రావెల్ అడ్వైజరీలు జారీ చేశాయి. మరోవైపు రైల్వే ట్రాక్‌లపై పెద్ద ఎత్తున నీరు చేరటంతో సెంట్రల్ రైల్వే మార్గంలో పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ముంబై నగరం, శివారు ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ అలర్ట్‌తో అధికారులు అప్రమత్తమయ్యారు.

# ప్రభుత్వ విద్యార్థులు ఆంగ్లంలో పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి





-"బుధవారం బోధన"కు ప్రాధాన్యం ఇవ్వాలి
-ఆంగ్ల ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ఆగస్టు 19( నీలగిరి ఎక్స్ ప్రెస్)
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇంగ్లీషులో పట్టు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు . కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధనలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులు విద్యార్థులు ఇంగ్లీషులో రాణించేందుకు తీసుకుంటున్న చర్యలను వేదికపై వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఆంగ్లంలో రాణించేందుకు వివిధ కార్యక్రమాలను అమలు చేయాలని అన్నారు. స్పెల్ బి, హ్యాండ్ రైటింగ్, బుక్ రివ్యూ, సందేశాత్మక సినిమా రివ్యూ రాయించడం వంటివి అమలు చేయాలని తెలిపారు. బుధవారం బోధనలో ఇంగ్లీష్ సబ్జెక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో లిటరల్లీ ల్యాంటన్ లాంగ్వేజ్ క్లబ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా విద్యార్థులు ఇంగ్లీష్, హిందీ, తెలుగు తదితర లాంగ్వేజీలలో పట్టు సాధిస్తారని తెలిపారు. ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానో ఉపకరిస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరు ఇంగ్లీషులో రాణించేలా చూడాలని అన్నారు. తల్లిదండ్రుల సమావేశంలోనూ విద్యార్థులు నేర్చుకున్న ఇంగ్లీష్ అంశాలను విద్యార్థుల ద్వారానే తెలియజేయాలని సూచించారు. పిల్లలతో ప్రతిరోజు ఒక పేజీ రాయించడం, రెండు పేజీలు చదివించడం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఆమెరికాలో 6 వేల విద్యార్థి వీసాలు రద్దు




న్యూఢిల్లీ ఆగస్టు 19( నీలగిరి ఎక్స్ ప్రెస్)
అమెరికా లో వీసా నిబంధనలు ఉల్లంఘించిన విద్యార్థులపై అక్కడి అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటోంది. తాజాగా 6 వేల మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాల ను రద్దు చేసినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ తన కథనంలో పేర్కొంది. అమెరికా విదేశాంగశాఖ ఈ విషయాన్ని వెల్లడించినట్లు ఆ మీడియా కథనం తెలిపింది. ఆ 6 వేల మందిలో 4 వేల మంది దేశ చట్టాలను ఉల్లంఘించడం, దాడులు, మత్తులో డ్రైవింగ్, దోపిడీలకు పాల్పడటం లాంటివి చేసినట్లు తెలుస్తోంది.అమెరికా చట్టాల్లోని ఐఎన్ఏ 3బీ కింద ఉగ్రవాదానికి పాల్పడిన దాదాపు 300 మంది కూడా ఆ జాబితాలో ఉన్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలో ఈ వీసాల రద్దు వ్యవహారం వెలుగులోకి రావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశంలో ఉన్నత విద్యావ్యవస్థను పునర్వ్యవస్థీకరించే పనిలోపడ్డారు. ప్రధాన విశ్వవిద్యాలయాలను లక్ష్యంగా చేసుకొని తీవ్రస్థాయిలో పాలసీల మార్పులు చేపట్టారు.ఇవి అంతర్జాతీయ విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. తొలుత జనవరిలో యాంటీ సెమిటిజమ్ (యూదులపై వ్యతిరేకత) ను అరికట్టేలా బిల్లును పాస్ చేశారు. అంతర్జాతీయ విద్యార్థులు పాలస్తీనాకు మద్దతుగా ఆందోళనలు చేపడితే.. నూతన ఆదేశాల ప్రకారం వారిని దేశ బహిష్కరణ చేయవచ్చు. విదేశీ విద్యార్థులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూల్‌ను నిలిపివేస్తూ జూన్‌లో ట్రంప్ కార్యవర్గం నిర్ణయం తీసుకొంది. అనంతరం సోషల్ మీడియా వెట్టింగ్‌ను కఠినతరం చేశారు. ఫారెన్ స్టూడెంట్స్ కచ్చితంగా వారి సామాజిక మాధ్యమ ఖాతాలు బహిర్గతం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల పోస్టులు, కామెంట్లు, లైక్‌లను అమెరికా అధికారులు పరిశీలించి, వారు జాతీయ భద్రతకు ముప్పు కాదని భావిస్తే మాత్రమే వీసా ప్రక్రియలో ముందుకు వెళ్తారు. ఇక కీలక విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు కేటాయించిన నిధుల్లో కోత విధించారు. క్యాంపస్‌లలో పాలస్తీనా అనుకూల ఆందోళనల్లో పాల్గొన్న చాలామంది విదేశీ విద్యార్థులను అరెస్టు చేయించారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థులను చేర్చుకోకుండా బ్లాక్ చేశారు. ఈ క్రమంలో ట్రంప్ కార్యవర్గం, విశ్వవిద్యాలయం మధ్య న్యాయపోరాటం మొదలైంది. గత ఏడాది గణాంకాల ప్రకారం దాదాపు 10 లక్షల మందికి పైగా అంతర్జాతీయ విద్యార్థులు అమెరికాలో చదువుతున్నారు. వారి నుంచి దాదాపు 43.8 బిలియన్ డాలర్లు అమెరికాకు లభించాయని అసోసియేషన్ వెల్లడించింది.

# గల్లంతైన 70మందిని ప్రాణాలతో గుర్తించడం అసాధ్యం



జమ్మూ ఆగస్టు 19( నీలగిరి ఎక్స్ ప్రెస్)
జమ్మూకాశ్మీర్‌లోని కిష్త్వార్‌లో గల్లంతైన 70మందిని ప్రాణాలతో గుర్తించడం దాదాపు అసాధ్యమని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. కిస్త్వార్‌లోని మాతా చాంది ఆలయానికి వెళ్లే మార్గం పొడవునా కుంభవృష్టి కారణంగా భారీ వర్షాలు కురవడంతో 64మంది మరణించగా, పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. మంగళవారం ఒమర్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ.. కిష్త్వార్‌లో పరిస్థితి అందరికీ తెలిసిందేనని, రోజులు గడుస్తున్న కొద్దీ గల్లంతైన 70మందిని సజీవంగా గుర్తించడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోందని అన్నారు. ఈ పరిస్థితుల్లో అంత్యక్రియలు నిర్వర్తించేందుకు మృతదేహాలనైనా కుటుంబసభ్యులకు అప్పగించేందుకు యత్నిస్తున్నామని అన్నారు.ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల పునరావాసంపై కూడా దృష్టి సారించామని అన్నారు. ఆగస్టు 14న కుంభవృష్టి తర్వాత చొసోటి గ్రామంపై కొండచరియలు విరిగిపడటంతో పాటు కొనిఫెర్ చెట్లు కూలిపోయయని అన్నారు. యాత్ర బేస్ క్యాంప్, తాత్కాలిక మార్కెట్ సహా కొన్ని దేవాలయాలు నేలమట్టమయ్యాయని అన్నారు. సుమారు 16 నివాసాలు దెబ్బతిన్నాయని చెప్పారు. పోలీసులు, సైన్యం, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, సిఐఎస్ఎఫ్ మరియు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ సంయుక్త బృందాలు సహాయక చర్యల్లో పాల్గన్నాయని అన్నారు. వందలాది మంది సహాయక సిబ్బందితో పాటు బండరాళ్లను పగలగొట్టే యంత్రాలు, డ్రిల్ సహా భారీ యంత్రాలను మోహరించామని, మృతదేహాలను వెలికితీసేందుకు యత్నిస్తున్నామని అన్నారు.

# మరాఠా యోధుడి ఖడ్గం సేకరణ



ముంబయి, ఆగస్టు 19( నీలగిరి ఎక్స్ ప్రెస్)
17-18 శతాబ్దాల మధ్యకాలంలో మరాఠా సామ్రాజ్యాన్ని దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించిన యోధుడు ఒకటో రఘుజి భోంస్లేకి చెందిన ఖడ్గాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. లండన్‌లో జరిగిన ఒక వేలంపాటలో చేజిక్కించుకున్న ఈ ఖడ్గాన్ని ముంబయికి తీసుకొచ్చారు. ఇది దేశ వారసత్వ సంపదను పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన చర్య అని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. ఖడ్గాన్ని పి.ఎల్.దేశ్‌పాండే అకాడమిలో భద్రపరిచామని, సాంస్కృతిక శాఖ మంత్రి అశీశ్ షెలార్ అన్నారు. ఈ ఖడ్గాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లేందుకు ఒక బైక్ ర్యాలీ నిర్వహించాలని ముందు నిర్ణయించారు కానీ భారీ వర్షాల కారణంగా దాన్ని రద్దు చేశారు. ఛత్రపతి షాహు మహారాజ్‌కు సేనాపతిగా పనిచేసిన రఘుజీ భోంస్లే నాగ్‌పుర్ సామ్రాజ్య స్థాపకునిగా ప్రసిద్ధుడు. ఆయన మరాఠా సామ్రాజ్యాన్ని బెంగాల్, ఒడిశా తదితర ప్రాంతాలకు విస్తరించారు.

# ఎన్‌డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ప్రతిపక్షాలు మద్దతివ్వాలి

న్యూఢిల్లీ ఆగస్టు 19( నీలగిరి ఎక్స్ ప్రెస్)
వచ్చే నెల 9న జరిగే ఉప రాష్ట్రపతిఎన్నికకు సంబంధించి ఎన్‌డీఏ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించిన విషయం తెలిసిందే. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ను తమ అభ్యర్థిగా బరిలోకి దింపింది. ఈ నేపథ్యంలో ఎన్‌డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ప్రతిపక్షాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీవిజ్ఞప్తి చేశారు.సీపీ రాధాకృష్ణన్ వివాదాలు లేని జీవితాన్ని గడిపారని, ఆయన చాలా వినయపూర్వకమైన వ్యక్తి అని ప్రధాని మోదీ కొనియాడారు. ఈ మేరకు ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ప్రతిపక్షాలు సహా అన్ని పార్టీలూ సహకరించాలని కోరారు. ఈ విషయంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్ని పార్టీల ఎంపీలతో నిరంతరం చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. పార్లమెంటులోని బాలయోగి ఆడిటోరియంలో ఎన్డీయే ఎంపీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ఎన్‌డీఏ ఎంపీలకు ప్రధాని మోదీ పరిచయం చేశారు. అనంతరం ఆయనను ప్రధాని, కేంద్ర మంత్రులు సన్మానించారు.